# ‘రాజ’ యోగి

శ్రీ గుండి రాజన్న శాస్త్రి

సంపాదకులు

**డా॥ పి. వారిజారాణి**

ఎమెస్కో

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | మహర్షి గుండి రాజన్న శాస్త్రి మహోదయులు - కొరిడె రామయ్య | 1 |
| 2. | శ్రీశాస్త్రిగారు ముక్త పురుషులు - కోవెల సుప్రసన్నాచార్య | 17 |
| 3. | యుగపురుషుడు - వి.యల్.యన్. శాస్త్రి | 20 |
| 4. | నడిచే దైవం గుండి రాజయ్యగారు - సంగనభట్ల నరసయ్య | 23 |
| 5. | అపరవేదవ్యాసులు - కె. నీలకంఠం | 26 |
| 6. | "పుణ్యశ్లోకస్య చరితం ఉదాహరణ మర్హతి<br>- బూరుగడ్డ నరసింహాచార్యులు | 30 |
| 7. | బ్రహ్మర్షి - పి. రామ్‌నారాయణ్ | 32 |
| 8. | మా గుండి రాజన్న శాస్త్రిగారు - జువ్వాడి రాంచందర రావు | 39 |
| 9. | ధర్మపురి రాజన్నా! వేవేల దండాలన్నా! - ఆచార్య చక్రవర్తుల | 44 |
| 10. | శ్రీమద్భాగవత విద్మన్మణి - రొట్టె విశ్వనాథ శాస్త్రి | 47 |
| 11. | భాగవత గురువులు - కాకిరి దత్తాత్రేయ శర్మ | 50 |
| 12. | "పరమ పూజ్యులు బ్రహ్మశ్రీ గుండిరాజన్నశాస్త్రిగారు"<br>- ఎస్.ఎమ్. వేంకటేశ్వరశర్మ | 52 |
| 13. | విన్నంత-కన్నంత - మంగళంపల్లి వేణుగోపాల శర్మ | 59 |
| 14. | పిబత భాగవతం - పురాణం మహేశ్వర శర్మ | 66 |
| 15. | భాగవత శిఖామణి - మందపల్లి పాపాచార్యులు | 69 |
| 16. | ధర్మపురి మహాక్షేత్రంలో ఒక భక్తరత్నము - జి. మోహన్ శర్మ | 71 |
| 17. | త్యాగమూర్తి - గుండి సీతారామ శాస్త్రి | 78 |
| 18. | పురాణ వాచస్పతి - వొజ్జల నరహరి శర్మ | 85 |
| 19. | అపరశుకులు - కాకెరి కృష్ణమూర్తి | 90 |
| 20. | పరమభాగవతోత్తమ అపర వ్యాసమునీంద్ర<br>- సంగనభట్ల శ్యామసుందర్ | 93 |
| 21. | పితృదేవో భవ - గుండి గోవిందశర్మ | 95 |
| 22. | చెఱగని స్మృతుల్లో తాతగారు - గుండి గుండయ్య | 98 |
| 23. | మార్గదర్శి - మా తాతగారు - వి. చంద్రలేఖ | 107 |
| 24. | అవతారపురుషులు - కొరిడె శంకర శర్మ | 115 |
| 25. | తాతగారి ప్రసాదమే మహాభాగ్యం - గుండి నర్సయ్యశర్మ | 120 |
| 26. | మధురానుభూతి - శ్రీధర్ కస్తూరి | 122 |

27. గురుబాంధవులు - పెండ్యాల బాలకృష్ణ 128
28. శ్రీశాస్త్రిగారితో నా అనుబంధం - కె. శివరామశర్మ 131
29. మహాయోగి - నేదునూరి బాపురావు 135
30. గురుదేవుల స్మృతిపథములో - ఉప్పల రాధాకృష్ణ 137
31. నృకేసరి అంశయే జైతాత - శ్రీమతి రుద్రంగి కమల 146
32. విశ్వమంతయు హరిమయము - కాశీవఝ్ఝల చంద్రమౌళి శర్మ 150
33. ఋషివరేణ్యులు - ఇందారపు నరసింగరావు 154
34. పరమ భాగవతోత్తములు - మధ్వాచారి రామకిషన్ 158
35. శ్రీ గురుభ్యోనమః - శ్రీమతి కె.సుమన్ 160
36. చైతన్య మూర్తి - జె. సురేంద్రకుమార్ 162
37. దైవం మానుష రూపేణ - కాకెరి గోపాల్ 165
38. గురుదేవుడు - చిలుకముక్కు నారాయణాచార్యులు 167
39. ఋషీశ్వరులు - వామనభట్ల చంద్రమౌళి 169
40. సత్యనిష్ఠ - ఇందారపు సాంబన్న 171
41. ఆచార్య దేవోభవ - శ్రీమాన్ నంబి వేణుగోపాలాచార్యులు 173
42. మరువలేని జ్ఞాపకాలు - సంగనభట్ల విజయకుమార్‌శర్మ 174
43. దొరకునా ఇటువంటి సేవ? - కొండా లక్ష్మీనరసింహమ్ 176
44. ధర్మపురీశుకః - కొరిడె విశ్వనాథ శర్మ 180
45. మహాత్మా రాజన్న శాస్త్రీ - వెల్మకన్నె హనుమాన్ శర్మ 182
46. కందాష్టకములు - సంగనభట్ల రామకిష్టయ్య 184
47. పద్య సుమాంజలి - గౌరిభట్ల రఘురామ శర్మ 186
48. 'మాననీయ మహర్షి' రాజన్నశాస్త్రి - గుండి రామ్‌కుమార్ 187
49. వందే నైష్ఠిక సుందరం - ముదిగొండ అమరనాథ శర్మ 189
50. స్మృత్యంజలి - గొల్లపెల్లి రాంకిషన్ 191

**అనుబంధం**

ఏం జరిగిందంటే... - గుండి విష్ణుప్రసాద్ 193
అమృతవాణి (శ్రీశాస్త్రి గారి ప్రవచనాలకు అక్షరరూపం)
- పి. వారిజారాణి 197
కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ,
'మ్రోయు తుమ్మెద' పుస్తకం నుండి 219
చిత్రమాలిక 221
రచయితలు/కవుల వివరములు 231

# మహర్షి గుండి రాజన్న శాస్త్రి మహోదయులు

– కొరిడె రామయ్య

**త**దేవ రమ్యం రుచిరం నవం నవం
తదేవ శశ్వన్మనసో మహోత్సవమ్।
తదేవ శోకార్ణవశోషణం నృణాం,
యదుత్తమశ్లోక యశోఽను గీయతే॥

గౌతమీతీర శ్రీ ధర్మపురీక్షేత్రావతారిణమ్।
గుండి రాజేశ్వరాచార్యం వందేఽపర శుకం మునిమ్॥

అనాదినుండి అఖిలాండకోటి బ్రహ్మాండమున "అఖండభారతదేశము" కర్మభూమిగా విరాజిల్లుచు వేదవిజ్ఞానమునకు, భక్తిజ్ఞానవైరాగ్యయోగమోక్ష పదసామ్రాజ్య సాధనలకు అగ్రగామిగా విశ్వవిఖ్యాతి గాంచినది. ఇట్టి పవిత్ర భూమండలమున తత్తత్కాలములలో..

"యద్యద్విభూతి మత్సత్వం శ్రీ మదూర్జితమేవ వా।
తత్తదేవావగచ్ఛ త్వం మమ తేజోఽంశసంభవమ్॥"

అనిన గీతాచార్య సంకల్పబలమున భగవత్తేజోఽంశసంభూతులు, లోకకల్యాణకారకులు, దివ్యజ్యోతిప్రకాశకులు, పరతత్త్వబోధకులు, యోగీశ్వరులు, సాధుమహారాజులు, సద్గురువరేణ్యులు, మహితాత్ములు, మహర్షులు, ధర్మపరిరక్షణ, విశ్వశాంతి స్థాపనలకై "లోకాః సమస్తాః సుఖినో భవంతు." అన్న లోకహితైషులు, ప్రత్యక్షదేవతలుగా అవతరించిన మహానుభావుల వరుసలోని వారే ఇహపరసాధనాత్మక సన్నివేశస్థలమైన దక్షిణభారత తెలుగు ప్రదేశ మందలి...

“దక్షిణాభిముఖీ గంగా యత్ర దేవో నృకేసరీ।
తచ్ఛ్రీధర్మపురీ క్షేత్రం కాశ్యా శ్శతగుణం భవేత్॥

అని “దక్షిణకాశిగా” లోకప్రతీతమైన “ధర్మపురి” హరిహర క్షేత్రమున (కరీంనగర్ జిల్లా) క్షేత్రమాహాత్మ్యమినుమడింప జేయుటకు, భాగవతాది ధర్మప్రచారమునకు అవతరించిన కారణరూపులు వేదాగమశాస్త్ర పురాణ పండితోత్తములు మహర్షి గుండి రాజన్న మహోదయులు.

శాస్త్రి మహోదయులు ఈ క్షేత్రమున వేదమూర్తులు “గుండి లక్ష్మీ నరసింహ ఘనపాఠి, శ్రీమతి లక్ష్మీ నరసమ్మ దంపతీ పుణ్యవిశేషమున మన్మథ నామ సం॥ మార్గశిర మాస శుక్లపక్షమున 9-12-1893 తేదీన దత్తావతారులుగా ఆవిర్భవించిన దివ్యమంగళ సుందరవిగ్రహులు. అనపత్యులైన ‘గుండి’ పాపయ్య శర్మ సంపన్న వశిష్ఠకుటుంబమునకు దత్తపుత్రులైరి. చిన్న నాటనే వీరు “ప్రహ్లాద” ఉద్ధవాదుల వలె పరమాత్మ చింతనాపరులు. దేవతాప్రతిమల వేషధారణలతో తోటి బాలుర చేరదీసి దివ్యప్రబంధగీతముల గానము చేయుచు భగవదాలాపనలచే తన్మయులై యుండెడివారట! వినయవిధేయతల పెద్దలకు పాదాభివందనము లాచరించుచు వృద్ధుల సేవించుచు వారి మహదాశీస్సుల నందుకొన్న సద్గుణశీలురు. “పువ్వు పుట్టగానే పరిమళించు” నన్నట్లు అల్లారు ముద్దుగా పెరిగిన పంచాబ్దంబుల బాలుడు ఆ కాలమునాటి ఉర్దూ భాషామాధ్యమమున ప్రాథమిక విద్యనభ్యసించి కొలది కాలముననే రాజపత్రముల చదివి అర్థము చెప్పుచూ రాజకీయోద్యోగులకు సంభ్రమాశ్చర్యముల కలిగించెడి వారట! అందరినీ కవితలు, నానుడులనానందపరచెడి వారట! మహామేధావులు త్రికాలజ్ఞులు శ్రీ వొఝ్ఝల హన్మంతయ్య సిద్ధాంతి సమక్షమున లీలావతీ గణితము మున్నగు లౌకికవిద్యల సాధించిరి. అష్టవర్షప్రాయముననకే ఉపనయన సంస్కార సదాచారులై గాయత్రీ మంత్రోపాసకులై తండ్రి కడ వేదాధ్యయనము గావించిన విద్యావిశారదులు. వేదశాస్త్ర రహస్యపారమార్థిక సాధనకు గీర్వాణవాణి తోడగునని బ్రహ్మశ్రీ మంథెన్న గట్టు కృష్ణశాస్త్రి గురువుగారి వద్ద ధర్మపురి గురుకులమున శాస్త్రాధ్యయన నిష్ణాతులైనారు. ధర్మపురికి వేంచేసిన శాస్త్రపండితులు పరమహంస పరివ్రాజకాచార్యుల సేవించి వేదవేదాంగ ప్రస్థానత్రయం,